# ఘనంగా నాగ పంచమి పూజలు



నగరంలోని కాశిబుగ్గ ఓ సిటీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రావణ శుక్రవారం నాగ పంచమి పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ గుడి అధ్యక్షురాలు దిద్ది సువర్ణ, కమిటీ సభ్యులు చారుకొండ అనసూయ, సూచన సునీత, రాచర్ల లక్ష్మి, బుడ్డ రాధ, రాజేశ్వరి, స్వరూప, విజయ, మానస, సరిత, గంగ, మంచాల ఉమ తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 347    శుక్రవారం | 09 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


'రోహిణి' దందాలో ఎవరి వాటా ఎంత.. త్వరలో మరో కథనం




# 'రోహిణి'లో మందుల దందా..

- కాలం చెల్లిన మందులకు కేరాఫ్ అడ్రస్
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- అక్కడ అడుగు పెడితే జేబు గుల్లా
- సంపాదన కోసం అక్రమ మార్గాలు
- తనిఖీలు చేసినట్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు
- ఎన్ని సంఘటనలు జరిగినా తీరు మారని యాజమాన్యం

గతంలో వైద్యో నారాయణో హరి అనేవారు. ఆధునిక సమాజంలో దాని అర్థం మారింది. వైద్యం పక్కా వ్యాపారంగా మారింది. కార్పొరేట్ ఆస్పత్రి ముసుగులో నిలువు దోపిడీ చేస్తున్నారు. సంపాదన కోసం అక్రమ మార్గాలను అన్వేషిస్తున్నారు. రోగి బాధను, వారి బంధువుల భయాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. ప్రాణాలను రక్షించుకుందామని వస్తే జేబు గుల్లా చేసి పంపుతున్నారు. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్లు, పీఆర్‌ఓలకు పర్సంటేజీలు ఇస్తూ అనైతిక పద్ధతిలో మెడికల్ దందా నిర్వహిస్తున్నారు. ఎంతో కాలంగా కాలం చెల్లిన మందులను రోగులకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బయట పడేయాల్సిన మందులను అధిక ధరలకు అంటగడుతూ కోట్లకు పడగెత్తుతున్నారు. ఇందుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది హనుమకొండలోని **రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి.** ఇక్కడ చేసేది వైద్యం కాదు దందా అంటూ పలు సంఘాలు బహిరంగంగా ఆరోపిస్తున్నాయి. ఆసుపత్రి సెల్లార్, ఇతర గదుల్లో లక్షల రూపాయల విలువ చేసే కాలం చెల్లిన మందులను గుట్టల్లా దాచారంటే వారు ఎంతటి ఘనులో అర్థమవుతోంది. అయితే ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయకుండానే చేసినట్లు తప్పుడు రిపోర్టులు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లాభాల్లో పోలీస్ అధికారులు, ఫైర్ సిబ్బంది, నిఘా సంస్థలతోపాటు కొందరు మీడియా ప్రతినిధులకు పెద్ద మొత్తంలో వాటాలు అందుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

– వరంగల్ వాయిస్, హనుమకొండ




వివరాలు 2లో..





8లో..


## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





8లో..


## జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

లక్నపల్లిలో మొక్కలు నాటిన కలెక్టర్





2లో


## సుసంపన్నమైనది ఆదివాసీ సంస్కృతి

రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి

# 'రోహిణి'లో .. మందుల దందా




**కాలం చెల్లిన మందులకు కేరాఫ్ అడ్రస్**

**రోగుల ప్రాణాలతో చెలగాటం**

**అక్కడ అడుగు పెడితే జేబు గుల్లా**

**సంపాదన కోసం అక్రమ మార్గాలు**

**తనిఖీలు చేసినట్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్న డ్రగ్ఇన్ స్పెక్టర్లు**

**ఎన్ని సంఘటనలు జరిగినా తీరు మారని యాజమాన్యం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రోగుల బాధ, వారి బంధువుల భయాన్ని హనుమకొండలోని రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం సొమ్ము చేసుకుంటోంది. అరువు వైద్యులను నియమించుకుని రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. హాస్పిటల్ కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపు నిర్వహిస్తూ కాలం చెల్లిన మందులను విక్రయిస్తూ కోట్లకు పడగెత్తుతున్నారు. లక్షల రూపాయల విలువ చేసే కాలం చెల్లిన మందులను ఆసుపత్రి సెల్లార్, ఇతర గదుల్లో దాచి పెట్టి రోగులకు అంటగడుతున్నారు. ఇంతటితో ఆగకుండా తమకు ఎక్కువ లాభం వచ్చే నాసిరకం మందులనే రోగులకు రాయాలంటూ డాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ తతంగాన్ని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం బయటపెట్టే వరకు బయటి ప్రపంచానికి తెలియలేదంటే రోగుల పేరు చెప్పి రోహిణి ఆసుపత్రి యాజమాన్యం ఎన్ని కోట్లు గడించి ఉంటుందో అర్థమవుతోంది.

### అక్కడ చేసేదంతా దందా..

పేరుకు అది కార్పొరేట్ ఆస్పత్రి. కాని అక్కడ జరిగేదంతా దందానే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలం చెల్లిన మందుల నుంచి గ్రామీణ ప్రాంతాలనుంచి రోగులను తీసుకువచ్చే వరకు అంతా దందానే కొనసాగుతోంది. ఆర్ఎంపీలు, పీఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్లు, పీఆర్ఓలకు పర్సంటేజీలు ఇస్తూ అనైతిక పద్ధతిలో మెడికల్ దందా నిర్వహిస్తున్నారు. రోగి చెల్లించే ఫీజు నుంచి సుమారు 30 నుంచి 40 శాతం కమీషన్లు ఇస్తూ అనైతిక వైద్యం కొనసాగిస్తున్నారు. మరి కొందరు మరో అడుగు ముందుకేసి గ్రామాల నుంచి రోగిని తీసుకొస్తే చాలు నీకింత..నాకింత అనే ధోరణిలో వైద్య వ్యాపారం నిర్వహిస్తున్నారు. కమిషన్లు, గిఫ్టులు, వాటాలు, స్టార్ హోటళ్లలో విందులు, విదేశీ ప్రయాణాలు.. ఇలా చెప్పుకుంటే పోతే రోహిణి యాజమాన్యం చెల్లించే డబ్బులతో ఆర్ఎంపీలు, పీఎంపీలు రాజభోగమే అనుభవిస్తున్నారు.

### పరీక్షల పేరుతో దోపిడీ..

చిన్నపాటి జ్వరం వచ్చినా ఇష్టారీతిగా రక్త, మూత్ర పరీక్షలు చేయిస్తూ లేని రోగాన్ని అంటగట్టే స్థాయికి రోహిణి యాజమాన్యం దిగజారింది. రోగి ఆసుపత్రికి వెళ్లగానే వైద్యులు అప్పుడే ప్రాణం పోతుందన్న హడావిడి చేయడం ఇక్కడ పరిపాటిగా మారిందన్న విమర్శలున్నాయి. ఇక ఆసుపత్రిలో చేరగానే ప్రిస్క్రిప్షన్ పేరిట ఫీజుల మోత మోగిస్తున్నారు. తర్వాత స్కానింగ్, ఎక్స్ రే, ఈసీజీ అంటూ అవసరం లేకున్నా పరీక్షలు చేయిస్తూ కమీషన్ల రూపంలో దోపిడీ పర్వానికి తెరలేపుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

### పట్టించుకోని యాజమాన్యం..

రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యానికి సంపాదన తప్ప సమస్యలపై పెద్దగా పట్టింపు లేదన్న విమర్శలున్నాయి. వారి నిర్లక్ష్యం కారణంగానే ఆసుపత్రిలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయంటున్నారు. అయినా యాజమాన్యం పోకడలో మార్పు రావడంలేదు. మెడికల్ నిబంధనలను పాటించడంలేదు. గతంలో ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ జరిగి పలువురు రోగులు ప్రాణాలు పోయినా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. నిబంధనల మేరకు అసుపత్రి చుట్టూ అగ్నిమాపక శకటాలు తిరిగే విధంగా సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ అవేమీ లేకుండానే ఎన్ఓసీ తీసుకొని అసుపత్రిని కొనసాగించడంపై ఫైర్ అధికారులు సైతం విమర్శలను ఎదుర్కొంటున్నారు. అయితే రోహిణి అసుపత్రిలో విక్రయిస్తున్న కాలం చెల్లిన మందులపై వివరణ కోరేందుకు ఆసుపత్రి యాజమాన్యం, ఆరోగ్య శాఖ అధికారులను ఫోన్ లో సంప్రదించేందుకు ప్రయత్నించినా వారు అందుబాటులోకి రాలేదు.



### పట్టించుకోని జిల్లా వైద్య శాఖ..

రోహిణి ఆసుపత్రిలోని మెడికల్ షాపులో కాలం చెల్లిన మందుల దందా జరుగుతున్నా నియంత్రించాల్సిన డ్రగ్స్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. రోహిణి ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాల్సిన వారే యాజమాన్యానికి అండగా నిలుస్తున్నారు.ఆఫీస్ లో ఉండే తనిఖీలు చేసినట్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలను నియంత్రించాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సైతం తమకు నెలవారీగా వాటాల వస్తే చాలు అంతా ఆల్ రైట్ అంటూ సర్టిఫికెట్ ఇస్తున్నారన్న విమర్శలున్నాయి. దీంతో ప్రైవేట్ మెడికల్ దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా పోతోందంటున్నారు. ఒకరిని చూసి మరొకరు అక్రమ దందా నిర్వహిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారన్న విమర్శలున్నాయి. అయితే రోహిణి ఆసుపత్రి యాజమాన్యానికి పోలీస్, ఫైర్, మీడియా మిత్రుల అండదండలు మెండుగా ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




# ముగిసిన లయన్స్ ఫెస్ట్

## ముఖ్య అతిథిగా హాజరైన కుందూరు వెంకట్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఉర్సు గుట్ట సమీపంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న లయన్స్ ఫెస్ట్ ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా 320ఎఫ్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కొండపల్లి రేణుక ట్రైనర్ గా వ్యవహరిస్తూ రెండు రోజులు శిక్షణ కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 39 పాఠశాల నుంచి ఉపాధ్యాయులంతా శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆర్సీఓ మనోహర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు జనగాం అంజిరెడ్డి హాజరై విద్యార్థుల ఆరోగ్య విషయాల్లో ఉపాధ్యాయులు ఎలా ఉండాలో తగిన సూచనలు సలహాలు అందజేశారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆహ్వానితులందరికీ ఇంగ్లీష్ మేడం భార్గవి కృతజ్ఞతలు తెలిపారు.

# సుసంపన్నమైనది ఆదివాసీ సంస్కృతి

**రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి**



**వరంగల్ వాయిస్, కేయూ :** సుసంపన్నమైనది ఆదివాసీ సంస్కృతి అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పాల్గొని విద్యార్థులను, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. సంస్కృతి పుట్టింది ఆదివాసీల నుంచే అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో 50 శాతం ఆదివాసి ప్రాంతాలున్నాయన్నారు. విశ్వవిద్యాలయంలో ఆదివాసీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆదివాసీ విద్యార్థులు పరిశోధనలపై శ్రద్ధ పెట్టాలన్నారు. కేవలం వ్యవసాయం మాత్రమే జీవన ఆధారం కాకూడదన్నారు. ఇతర రంగాలలో కుడా ప్రవేశించి నిపుణులు కావాలన్నారు. అనంతరం ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.భిక్షపతి రావు మాట్లాడుతూ ఆదివాసీలు వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. మన పూర్వికులు సంప్రదాయ పద్ధతులతో వ్యాధులు, రోగాలు నివారణ చేశారన్నారు. ఆదివాసీలు చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి తమ ప్రజల్లో అవగాహనా కల్పించి ప్రభావితులను చేయాలన్నారు. అనంతరం విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఈసం సారయ్య దొర మాట్లాడుతూ మూలాలను మరువవద్దన్నారు. చాల శాస్త్రియమైనది మన గోత్ర వ్యవస్థ అని, భావాలూ, ఉద్దేశ్యాలు మంచివిగా ఉండాలన్నారు. సభాధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ 90 దేశాల్లో ఆదివాసీలు ఉన్నారని, 30 సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని, అటవీ సంపదను రక్షించే వారు ఆదివాసీలు అని, ఆదివాసీలలో అవగాహన, ఇతర కార్యక్రమాలకు నిధులు పెంచాలన్నారు. అంతకు ముందు మొదటి గేటు నుంచి ఆదివాసీ కల్చరల్ ర్యాలిని నిర్వహించి, పతాక ఆవిష్కరణ చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదేశాల మేరకు 19వ డివిజన్ అధ్యక్షుడు మామిడాల సతీష్ కట్టర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ సన్నాక సమావేశం డివిజన్ నాయకులతో, బూత్ అధ్యక్షులతో కలిసి నిర్వహించారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు కోట్లాది దేశ ప్రజలతో పాటు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు, భవనాన్ని సందర్శించి, వారు హర్ ఘర్ తిరంగ'లో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనేలా చూడాలని, తద్వారా వారిలో జాతీయ సమైక్య భావన పెంపొందుతుందని తెలిపారు. డివిజన్‌లో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖ్ లను 13 తేదీన ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతం ఆలపించాలన్నారు. 19వ డివిజన్ లోని ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు బూత్ స్థాయిలో 15న జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలని పిలపునిచ్చారు. డివిజన్ లోని ప్రతి ఒక్క ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేసే విధంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా మాచర్ల దీన్ దయాల్, బూత్ అధ్యక్షుడు అల్లి అజయ్, గుర్రం సత్యనారాయణ, ముచ్చర్ల ప్రభాకర్, కోటి, కడారి ఓంప్రకాష్, గడ్డం భాస్కర్, రుద్రోజు అరవింద్, ఆడెపు అనిల్, రాఘవ చారి, చింతనూరి రాము, బ్రహ్మాచారి, పావుడాలా సుదర్శన్, మెరుగు ప్రకాష్, డివిజన్ నాయకులు, ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చివరి రోజు స్వచ్ఛదనం-పచ్చదనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో శుక్రవారం చివరి రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచినీటి అవగాహన సదస్సు నిర్వహించారు. డోర్ టు డోర్ వెళ్లి వాటర్ ను చెక్ చేసి ఏ విధంగా ఉంటే బాగుంటుందో ప్రజలకు చెప్పి వారికి మంచినీటిని ఎలా వాడాలో అవగాహన కల్పించారు. ఎస్సార్ తోట, జీపీఎస్ స్కూల్ వద్ద సీసీ రోడ్డు గుంతలను కంకర పోసి పూడ్చారు. అలాగే, అంగన్వాడీ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించి జీపీఎస్ స్కూల్ కాంపౌండ్ లో మొక్కలు నాటడం జరిగింది. మధ్యాహ్నం భోజనం వంటలు వండి పిల్లలకు మంచిగా సరిపడా ఆహారం అందించాలని సూచించారు. ఎస్సార్ తోట, కనకదుర్గ టెంపుల్, కీర్తి బార్ లైన్, పుట్నాల మిల్లు, వాణి స్కూల్ ఏరియాలో సందర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని ఆర్పీలు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, స్పెషల్ ఆఫీసర్, ఏఈ ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్, వార్డ్ ఆఫీసర్, మున్సిపాలిటీ, జవాన్ జీవన్ కుమార్, అర్బన్ మలేరియా సిబ్బంది, గవర్నమెంట్ టీచర్స్ జయప్రకాష్, రాజు, డాక్టర్లు ఏఎన్ఎం, ఇంజినీరింగ్ సెక్షన్ లైన్ మెన్ సాంబయ్య, డివిజన్ లోని ముఖ్య మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తుల కిటకిట



**వరంగల్ వాయస్, వరంగల్ :** నాగ పంచమి సందర్భంగా నర్సంపేట్ రోడ్డులో శ్రీకనకదుర్గ దేవస్థానంలోని నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తులు నాగేంద్రుడికి పుట్టలో పాలు పోసి పండ్లు సమర్పించి మొక్కులు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బడా కార్పొరేట్ దోపిడీదారులు దేశం వదిలి వెళ్లిపోవాలి

### రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం క్విట్ ఇండియా డే సందర్భంగా దేశవ్యాప్తంగా నిరసన తెలియజేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాతీయ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కార్మిక రైతు సంఘాల నాయకులు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. దాదాపు అరగంట సేపు జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల దయాకర్ అధ్యక్ష వహించగా రైతు కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2018 సంవత్సరం నుంచి రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని ఫలితంగా వారు హక్కులు ఉపాధి కోల్పోతున్నారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన రైతు ఉద్యమానికి తలొగ్గి నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని వారు విమర్శించారు. 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను, హరించిందని ఈ దేశ బడా కార్పొరేట్ దోపిడీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నదని, విదేశీ కార్పొరేట్ శక్తులకు పన్ను రాయితీని ఇస్తున్నదని మండిపడ్డారు. వ్యవసాయ పరిశోధనలకు అమెజాన్, సిన్జెంటా, బేయర్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల నాయకులు పెద్దారపు రమేష్, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, గన్నారపు రమేష్, ముక్కెర రామస్వామి, నర్రా ప్రతాప్, గోనే కుమార స్వామి, సాగర్, దామెర కృష్ణ, బాబురావు, ఐలయ్య, ఎండీ ఇస్మాయిల్, రవి యాదవ్, ఇనుముల శ్రీను, ఓదెల రాజయ్య, దామెర కృష్ణ, రాజనర్సయ్య, ఎండీ యాకూబ్, బరపటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**వరంగల్ వాయిస్, కాటారం :** డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాటారం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మ్యాక అభినవ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, గారేపల్లి ఎల్జి గార్డెన్స్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల ప్రభావం, ఆడపిల్లల రక్షణ, సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహా కార్యదర్శి దామర కిరణ్, జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్, మండల అధ్యక్షుడు అఖిల్, కార్యదర్శి ఈశ్వర్, కమిటీ మెంబర్లు వినయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో పెరిగిపోతున్న పాశ్చాత్య నాగరికత మోజులో యువత, విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలు కావద్దని ఎస్ఐ అభినవ్ అన్నారు. ఆడపిల్లల రక్షణ విషయంలో మగ పిల్లలు హుందాగా, గౌరవంగా, కలిసిమెలిసి ఉండాలని, ఈవ్ టీజింగ్ ఇతరత్రా దుశ్చర్యలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి, లాంటి వాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. గంజాయి కేసులో ఇరికినట్లయితే.. జీవితాంతం కోర్టుల చుట్టూ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నిర్వాహకులను అభినందించారు. మాంటోస్సరీ, విద్యానికేతన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహిళల మెడలలో బంగారు గొలుసులను చోరి చేసే నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను శుక్రవారం మట్టెవాడ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బొల్లా అనిల్, మొహమ్మద్ భాసిత్, షారుఖ్ ఖాన్, షోయబ్ ఖాన్ లు ఒక ముఠా ఏర్పడి సులభంగా డబ్బుల సంపాదించవచ్చనే ఉద్దేశ్యంతో వరంగల్ కొత్తవాడ ఏరియాకు చెందిన మహిళ తన కూతురుతో వెళుతుండగా దారి కాచి ఆమె మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసుకు లాక్కొని వెళ్లారు. వెంటనే మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో సదరు బాధిత మహిళ పిర్యాదు చేయడంతో స్పందించిన పోలీసులు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందుతులను పట్టుకున్నారు. నిందితుల నుంచి రెండు తులాల పుస్తెల తాడు. (రూ.1,50,000) స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. నిందితులపై గతంలో భూపాలపల్లి, వైజాగ్, పరకాల, వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీసు స్టేషన్లలో పలు నేరాల కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన మట్టేవాడ ఇన్ స్పెక్టర్ టి. గోపి, అబ్బయ్య, సీసీఎస్ ఇన్ స్పెక్టర్, నరేష్, ఇన్ స్పెక్టర్ భూపాలపల్లి, అండ్ టీం, మట్టేవాడ సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్.విట్టల్, సిబ్బంది, పీసీఎస్ హరి కాంత్, విజయ్ కాంత్, అలీ, రాజేందర్, మధుసూదన్, ప్రసాద్, తిరుపతయ్య హెూంగార్డ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, జమ్మికుంట పోలీసులను సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ బి. నందిరాం అభినందించారు.

# గట్లకానిపర్తి గ్రామ వాసి మూరె రాజుకు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకుడు మూరె రాజు ఎంఫిల్ డిగ్రీ సాధించారు. ఈ మేరకు గురువారం కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రామోజీ నరసింహ చారి రాజుకు ఎంఫిల్ డిగ్రీని ప్రకటించినట్లు తెలిపారు. బీఎస్ రాములు 'చూపు' నవల-ఒక పరిశీలన అనే అంశంపై కేయూ విశ్రాంతచార్యులు వేలూరి శ్రీదేవి పర్యవేక్షణలో మూరే రాజు ఈ పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కానపర్తి గ్రామానికి చెందిన రాజు ప్రస్తుతం మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని ఎం ఫిల్ డిగ్రీ సాధించిన మోరే రాజును సహజర అధ్యాపకులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా మూరె రాజు మాట్లాడుతురీ బీఎస్. రాములు 'చూపు' నవల - ఒక పరిశీలన అనే పరిశోధనాంశాన్ని సూచించి పర్యవేక్షకురాలిగా వ్యవహరించిన పరిశోధనను పూర్తి చేయించిన ఆచార్య వేలూరి శ్రీదేవికి, తెలుగు విభాగం శాఖాధ్యక్షులు, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య ఏటూరు జ్యోతికి, తెలుగు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్ డా.మంథని శంకర్ కు, ఆచార్య బన్నఅయిలయ్యకు, ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లుకు, డా.గంగు కిషన్ ప్రసాద్ కు, సాగరిజమ్ సెల్ డైరెక్టర్ డా.ఎల్.పి. రాజ్ కుమార్ కు, నా పరిశోధనకు సంబంధించి తన కలం నుంచి జాలువారిన ఎన్నో పుస్తకాలను అందించిన నా పరిశోధన రచయిత బీఎస్. రాములుకు పేరుపేరున నా కృతజ్ఞతలు తెలిపారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు కీ?శే? మోరె సరోజన-మాలగాంకు, తన జీవిత భాగస్వామి సుమతికి, తన సహెూదరుడు సంపత్ సుప్రియకు, తన సతీమణి సహెూదరి ప్రభావతి- అనిల్ కుమార్ కు, తన బావమరిది ప్రతాప్ కి ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం నవ్వులు చిందిస్తూ, నా పరిశోధనలో చిట్టి చేతులతో సహకరించిన తన పిల్లలు చిరంజీవులు వేదశ్రీ, శ్రీహర్ష లకు మూరె రాజు ఆశీస్సులు అందించారు. తన పరిశోధనకు సహకరించిన అన్నడా.ఎం.వి. పట్వర్ధన్- స్వరూపకు, బావగారు గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణికి, పూజారి విజయ్-సుజాతలకు, పరిశోధక మిత్రులు గంట అశోక్, కాపర్తి స్వరాజ్యం, పొన్నగంటి స్వప్న, రాధారపు మమతలకు, మిత్రులైన బిల్లు నవీన్, బత్తిని సరేష్, భూక్య తిరుపతి, జార్జి మహేష్ కుమార్, జాడి భరత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం గ్రంథాలయ సిబ్బందికి, తనకు సహకరించిన తెలుగు శాఖ బోధనేతర సిబ్బందికి, ఈ సిద్ధాంత వ్యాసాన్ని చక్కగా డి.టి.పి. చేసిన పుట్ట భరత్ కుమార్ కు మూరె రాజు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాలీసెట్-2024 ప్రవేశాల దరఖాస్తుల స్వీకరణ

**ఈనెల 11లోపు దరఖాస్తు చేసుకోవాలి**

**పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బైరి ప్రభాకర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో పాలీసెట్-2024 తక్షణ ప్రవేశాలు శుక్రవారం నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభమైందని పాలీసెట్-2024 ఉత్తీర్ణులై డిప్లొమా ప్రవేశం పొందని విద్యార్థులు, అలాగే పాలీసెట్ 2024 ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు స్పాట్ అడ్మిషన్స్ కు అర్హులని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపాల్ డా.బైరి ప్రభాకర్ మాట్లాడుతూ వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో స్పాట్ అడ్మిషన్స్ కోసం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో 7 సీట్స్ ఖాళీగా ఉన్నాయని, అందులో ఎస్సీ జనరల్ ఓయూలో రెండు ఖాళీలు, ఎస్సీ గర్ల్స్ ఓయూలో ఒక ఖాళీ, ఎస్టీ గర్ల్స్ ఓయూలో ఒక ఖాళీ, బీసీ-ఏ జనరల్ ఓయూలో ఒక ఖాళీ, బీసీ-బీ గర్ల్స్ యూఆర్ లో ఒక ఖాళీ, బీసీ-డి జనరల్ ఓయూలో ఒక ఖాళీ ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ కోసం విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 11 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 12 ఉదయం 11:00 గంటల లోపు పాలిటెక్నిక్ కళాశాలలో హాజరు కావలసి ఉంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్స్ కోసం హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు పాలీసెట్ ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమో, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ ఒరిజినల్స్ తో పాటు ఒక కాపీ జిరాక్స్ సెట్ కూడా తమ వెంట తీసుకోని రావాలని పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు వెంటనే కాలేజీ రుసుం రూ.5080 ఫీజుతో పాటుగా ప్రాసెసింగ్ ఫీజు ఎస్సీ, ఎస్టీ రూ.300 పాలీసెట్ క్వాలిఫైడ్ వారు, రూ.550 పాలీసెట్ క్వాలిఫైడ్ కాని వారు, ఇతరులు రూ.600 పాలీసెట్ క్వాలిఫైడ్ వారు రూ.1100 పాలీసెట్ క్వాలిఫైడ్ కానివారు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ ఉండదని ప్రిన్సిపాల్ తెలిపారు.



# గ్రీన్ ఫీల్డ్ రైతులతో రెవెన్యూ అధికారుల మీటింగ్



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం మాదారం (సీతారాంపురం)లో రెవెన్యూ అధికారులు గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం పాక్స్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతులందరూ మాకు జీవనాధారమైన పంటలు పండించుకునే భూములను గ్రీన్ ఫీల్డ్ హైవేకు అప్పగించేది లేదని, పచ్చని పంటలు పండే భూములు తీసుకొని రైతులకు అన్యాయం చేయొద్దని తెలిపారు. ఒకవేళ భూములు ఇవ్వాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం ధర చెల్లించి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న రైతులందరూ పాల్గొన్నారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షకు తరలిరండి

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద శనివారం నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. "జాతీయ ఓబీసీ ప్రజా సంఘాల జేఏసీ"ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో బీసీ నాయకుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... బీసీల కుల జన గణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ, బీసీ సంఘాల నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బీసీ హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, బీసీ నాయకులు పులి రజినీకాంత్, తాడిశెట్టి క్రాంతికుమార్, బుద్దె వెంకన్న, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, శరత్ చంద్ర, గొల్లపెల్లి వీరస్వామి, గంధ్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంతాచారి, కొక్కిస్ సతీష్, రాకేష్, నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దుదాం

**కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాజీపేట పట్టణం 62వ డివిజన్ లోని సోమిడీ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని చెట్లను నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి కాలుష్య రహితం డివిజన్ కు కృషిచేయాలని ప్రజలను కోరారు. డివిజన్ లో పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసర ప్రాంతాలు, పాఠశాల పరిశుభ్రంగా ఉంటే డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు కృషి చేయాలని ఆదేశించారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఇళ్లల్లో కూడా దోమల బెడద లేకుండా పాత కుండలు, పాత టైర్లలో, డ్రమ్ములు, తదితర వాటిలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి ఏ.ఈ రామన్న, నార్లగిరి శ్రీనివాస్, భాగ్యలత, హరిత, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, శానిటేషన్ సిబ్బంది , జవాన్ సుశీల్, వర్ధన్, గవర్నమెంట్ స్కూల్ డిపార్ట్మెంట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన కేతిపాక ఉప్పలయ్య, జక్కు సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మాజీ ఉపసర్పంచి యుగంధర్ యాదవ్, మాజీ వార్డుసభ్యులు కొమరారెడ్డి, గుండా రంజిత్ గురువారం బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు 50కిలోల బియ్యం చొప్పున అందజేశారు.

# యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యువజన కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పశ్చిమ అసెంబ్లీ అధ్యక్షుడు కోడిపాక గణేష్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రేపల్లె రంగనాథ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలన్న ఉద్దేశంతో మన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అఖిల భారత యువజన కాంగ్రెస్ ను ప్రారంభించి నేటికీ 64వ సంవత్సరాలు అయిందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ తో ఎంతో మంది తమ రాజకీయ జీవితాన్ని మొదలు పెట్టి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సీఎంలుగా రాణించారన్నారు. అంతటి ప్రాముఖ్యం గల చరిత్ర కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం యూత్ కాంగ్రెస్ దని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి తోట పవన్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు పాలకొండ సతీష్, జిల్లా యువజన నాయకులు నమీండ్ల మనోజ్, బన్నీ సాయిరాజ్, సాంబ రాజ్, సాయి, వీరగంటి సంజయ్, వంశీ యాదవ్, అలెగ్జాండర్, రేవెల్లి రాకేష్, రమేష్, వెంకట్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐకి డ్యూయల్ డెస్క్‌ల వితరణ

**శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ వెల్లడి**



**వరంగల్ వాయిస్, కాటారం :** మంథని నియోజకవర్గం లోని కాటారం ఐటీఐ కళాశాల విద్యార్థులకు అనుకూలంగా ఉండే డ్యూయల్ డెస్క్ టేబుళ్లను అందజేయనున్నట్లు శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు వెల్లడించారు. శుక్రవారం శ్రీనుబాబును మంథనిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ భిక్షపతి, స్టాఫ్ సతీష్, పార్టీ నాయకులు ఆత్మకూరి కుమార్, భూపెల్లి రాజులు కలిశారు. ఐటీఐ కాలేజీలో సమస్యలను ప్రిన్సిపాల్ భిక్షపతి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఐటీఐ కాలేజీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన నిర్ణయాలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని శ్రీను బాబు పేర్కొన్నారు.

# మొక్కలను నాటి సంరక్షించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాల్ పూర్ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థి విద్యార్థిలతో ర్యాలీ నిర్వహించి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. డివిజన్ లో పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. డివిజన్లలో తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం, క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, మున్సిపల్ అధికారులు, కార్మికులు, విద్యార్థి విద్యార్థినీలు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మండలంలోని మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో శుక్రవారం వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్, ఎక్సైజ్ ఎస్ఐ లింగా గౌడ్ లు తమ సిబ్బందితో కలిసి సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆయా గ్రామాల్లో నలుగురు వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న 750 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయటంతో పాటు 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. కాగా, గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. గుడుంబా తయారు చేయటం, అమ్మటం చట్టరీత్యా నేరమని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయాలు జరిపిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీనివాస టైలర్ షాప్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కుమార్ పల్లిలో శుక్రవారం రోజు శ్రీనివాస టైలర్ షాప్ ప్రారంభోత్సవం జరిగింది. షాపు యజమాని తాళ్ల దయానంద్ నిర్వహిస్తున్న ఈ షాపును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తితో కలిసి ప్రారంభించారు. టైలర్ రంగంలో దయానందుకు మూడున్నర దశాబ్దాల అనుభవం ఉంది. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ ఎడిటర్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టైలర్ షాప్ యాజమాని తాళ్ల దయానంద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బిన్నీ లక్ష్మణ్, తాళ్ల ఉమాదేవి, వరుణ్, మామిడి శ్రీదీప్ తో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 31వ డివిజన్ పరిధిలోని కె.ఆర్ టౌన్ షిప్ లో వన మహోత్సవం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలను నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొక్కలను పెంచుదాం కాలుష్యాన్ని నివారిద్దామని ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లలో కాలనీలలో మొక్కను నాటి వాటిని కాపాడుకునే విధంగా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ డీఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్ లోకనాథం, టౌన్ షిప్ పెద్దలు సంతోష్ రావు, శ్రీనివాస్, రవీందర్, మున్సిపల్ జవాన్, సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల హాస్పటల్ కు వచ్చే నిరుపేదల కోసం ప్రతిరోజు 250 మందికి పైగా ఉచిత భోజనం అందిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి అన్నారు. అలాగే మరెన్నో సేవ కార్యక్రమాలు చేపడుతున్న జయశంకర్ ఫౌండేషన్ వారి సేవలను ప్రభుత్వం గుర్తించి వీరికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దాతలు కూడా ముందుకు వచ్చి వీరికి పెద్ద ఎత్తున విరాళాలు అందించాలన్నారు. నా వంతు సహకారం కూడా త్వరలోనే అందిస్తానని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి తెలిపారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి

### కాజీపేట ఎస్ఐ లవన్ కుమార్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** యువత, గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి నిర్మూల కోసం కృషి చేయాలని కాజీపేట ఎస్సై వి.లవన్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాజీపేట ఫాతిమా నగర్ లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ ను నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడుదాం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందన్నారు. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతని చెప్పారు. దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై నిత్తేజంగా మారుతున్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వినియోగం వలన యువశక్తి పెడదారిన పడుతుంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని, సకల అనర్థాలకు, అరాచాలకు, హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి లాంటి మత్తు వ్యసనాలకు యువత దూరంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందని పిలుపునిచ్చారు. చాలామంది మత్తుకు బానిసలు అవుతున్నారని, జీవితాన్ని కోల్పోతున్నారని, అలాంటి వాటికి వ్యతిరేకంగా, దూరంగా విద్యార్థులు యువకులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్యాంసుందర్, మెలుహా ఏజీఎం బొజ్జ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

### కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పచ్చని చెట్లు పెంచడం వలన మనకు అనేక ప్రయోజనాలతో పాటు ఆరోగ్యంగా జీవిస్తామని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ డివిజన్ ఆఫీసర్ వెంకన్న ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథి హాజరై మొక్కలను నాటి మాట్లాడారు. మొక్కల పెంపకం వలన మనకు చేకూరే లాభాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉర్సు హరిజన వాడ గుండు మైసమ్మ ప్రాంతంలో కార్పొరేటర్ మరుపల్ల రవి స్థానిక ప్రజలతో కలిసి శ్రమదానం చేసి రోడ్ల పై విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపచేశారు. ప్రతి వ్యక్తి శ్రమదానంతో తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి అంటువ్యాధులు రావన్నారు. సీఆర్ఎస్ భవన్ లో డివిజన్ లోని విద్యార్థులకు ప్రజలు ప్లాస్టిక్ వాడకం వలన జరుగు ఇబ్బందులపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తామని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ వెంకన్న, వార్డు ఆఫీసర్ ఎన్.శంకర్, పాఠశాల కార్యదర్శి యెర కోటేశ్వర్, హెచ్ఎం సీహెచ్ సోమశేఖర్, సంబె రజిత, జవాన్ ప్రశాంత్, ఆర్పీలు సంధ్య, రాధికా, మాధవి, వినోద, స్రవంతి, శ్రీలత, స్వర్ణలత, ఏఎన్ఎం అనిత, ఆశ వర్కర్స్ అనిత, సుధా, పద్మ, వీణా, మలేరియా సిబ్బంది ప్రదీప్, కిరణ్, సరిత పాల్గొన్నారు.

**నాగ పంచమి పూజలు..**

శ్రావణ శుద్ధ నాగ పంచమి సందర్భంగా శుక్రవారం 40వ డివిజన్ లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో కార్పొరేటర్ మరుపల్ల రవి నాగదేవతకు పాలు పోసి కొబ్బరి కాయ కొట్టి పూజ చేశారు. నాగదేవత అనుగ్రహం వలన ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని నాగదేవతను వేడుకొన్నారు.

# గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తాం

### ములుగు కలెక్టర్ దివాకరన్ టీఎస్



**వరంగల్ వాయిస్, ఏటూరునాగారం :** ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐటీడీఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయతో కలిసి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఏటూరునాగారంలోని బస్టాండు నుంచి ఐటీడీఏ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసి చట్టాలు



గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐటీడీఏ పరిధిలోని అన్ని ఆదివాసి గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లోని వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, గిరిజనులు పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న నెల రోజుల కాలంలో ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ మీ అందరికీ న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే మీ అందరూ వెంటనే పోలీసులను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి. వేదికపై కలెక్టర్, పీఓ విద్యార్థినులతో కలసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే.సత్యా పాల్ రెడ్డి, ఆదివాస సంఘ నాయకులు పట్నం ఉపేందర్, పొడం బాబు, చింత కృష్ణ, పులస బాలు, మైపతి సంతోష్, పోడి రత్నం, గొప్ప వీరయ్య, ఈఈ వీరభద్రం, డీడీ పోచం, ఎస్ఓ రాజ్ కుమార్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన పరిశోధనలు జరగాలి

## ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ



**వరంగల్ వాయిస్, కేయూ :** విలువలతో కూడిన నాణ్యమైన పరిశోధనలు కొనసాగించాలని ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్ డీ విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం చివరి రోజులో ముగింపు సమావేశంలో భాగంగా ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ ముఖ్య అధితిగా హాజరై "శాంప్లింగ్ టెక్నిక్స్" అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. సామాజిక శాస్త్ర పరిశోధనలు విలువలతో కూడిన నాణ్యమైన పరిశోదనలు కొనసాగించాలని పరిశోధక విద్యార్థులు సామాజిక సమస్యలను అధ్యయనం చేయు సందర్బంలో పరిశోధక అంశం ఎంపిక, లక్ష్యంతో పాటు పరిశోధన ప్రాధమిక ఉదేశ్యాలు, సార్వత్రిక ఆచరణకు ఉపయోగకరమైన సూత్రాలను ఆవిష్కరిచడం, అధ్యయనం చేయవలిసిన జనం ఎక్కువగా ఉన్నపుడు శాంప్లింగ్ పద్ధతి వలన కొన్ని అంశాలని సూత్రికరించడం సాధ్యమవుతుందని తెలియజేశారు. శాంప్లింగ్ పద్ధతి వలన తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో కచ్చితమైన పరిశోధన పూర్తి చేయడానికి వీలవుతుందని, దీంతో పరిశోధనలో కావలిసిన స్థిరత్వం, విలువ ఏర్పడుతాయని తెలియజేశారు. అధ్యయనం చేయవలిసిన అంశాలు ఎక్కువగా ఉన్నపుడు సమయాన్ని శక్తిని సరిగా ఉపయోగించడంలో కచ్చితమైన ఫలితానివ్వడానికి విస్తృత స్థాయిలో తప్పు లేకుండా పరిశోధించడానికి పన్నెండు శాంప్లింగ్ పద్ధతుల వలన ఇది సాధ్యమవుతుందని తెలియజేశారు. అనంతరం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ తోట సత్యనారాయణ "సామాజిక శాస్త్రల పరిశోధన సమస్యలు సవాళ్లు"అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు భావనాత్మకమైనటువంటి పరిశోధనను నిర్వహించడమే ప్రధాన సమస్య అని శాస్త్రియ సామాజిక యధార్థ, విలువలతో కూడిన పరిశోధన జరగాలన్నారు. ప్రభుత్వాలు కూడా పరిశోధనకవసరమైన సరైన నిధులు సమకూర్చాలని అన్నారు. పరిశోధనలో నాణ్యత సాంకేతికత అంశాలపై పరిశోధకులు కచ్చితంగా దృష్టిసారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్, చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమా శంకర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

## కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 60వ డివిజన్ లోని ప్రణయ్ భాస్కర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మొక్కలు నాటారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, వీధుల్లో మొక్కలు పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రజిత, రామరాజు, బీజేపీ జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ అశోక్, డివిజన్ అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ప్రవీణ్, యువ మోర్చా అధ్యక్షులు కటకం బాబీ, రాము, వార్డు ఆఫీసర్ హరనాథ్, జవాన్ రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆదివాసులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని విద్యాధికులై జీవితంలో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. "ప్రపంచ ఆదివాసి దినోత్సవం "సందర్భంగా హంటర్ రోడ్డులోని శ్రీ వ్యాస ఆవాస పాఠశాలలో విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పించే వసతులను సౌకర్యాలను వినియోగించుకుని ప్రతి ఒక్క ఆదివాసి యువతీ, యువకులు ఎంతోమంది అనేక ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కీలక పదవులలో కొనసాగుతున్నారని, మరి ఇటువంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పెండ్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆదివాసి విద్యార్థులు ఏవైనా సహకారం కావాలంటే తమ సంస్థ ద్వారా చేయటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.విశ్రాంత ప్రిన్సిపల్ మనోహర స్వామి, వాసు, ఆవాస పాఠశాల సిబ్బంది రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

## టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి హనుమకొండ సర్కిల్ ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈ ఆపరేషన్, కన్ స్ట్రక్షన్ , కమర్షియల్, ఎంఆర్టీ, డీపీఈ శాఖలు, ఎస్ఏఓ, ఏఏఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ విధిగా చేపట్టడం వలన అంతరాయాలు, బ్రేక్ డౌన్స్ చాలా వరకు తగ్గుతాయన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విశ్లేషించుకోవాలని అందుకు తగ్గట్టుగా కార్యచరణ రూపొందించుకోవాలని కోరారు. ట్రాన్స్ ఫార్మర్ల రిపేర్లు పెంచాలని, ఓవర్ లోడ్ భారం పడకుండా టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకోవాలన్నారు. యూనిక్ పోల్ నంబరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. 33/11 కేవీ ప్రత్యామ్నాయ లైన్ ల విద్యుత్ సరఫరా ద్వారా చాలా వరకు అంతరాయాలను తగ్గించవచ్చని, త్వరితగతిన పనులు ముమ్మరం చేయాలనీ వివరించారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్ లు ఆపరేట్ అయ్యేటట్లు చూడాలని, కేవలం అవసరం ఉన్నంత వరకే ఆఫ్ చేసుకొని పనులు చేసుకోవచ్చని తద్వారా అంతరాయాలు తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ సర్వీసుల రిలీజ్ వేగవంతం చేయాలన్నారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విద్యుత్ అధికారుల "పొలం బాట" మంచి సత్ఫలితాలు ఇస్తుందని , రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టుకోవాలని వాటి వల్లకలిగే లాభాలను వివరించాలని అన్నారు. రెండు సంవత్సరాల పైబడిన వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయాలన్నారు. కొత్త సర్వీసుల మంజూరు డిజిటలీకరణ చేయాలనీ అన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా పూర్తిస్థాయి నిబ్బద్ధతతో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలనందించడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్లు, బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, టి.మధుసూదన్, సీజీఎంలు కె .కిషన్, రవీంద్రనాథ్, అశోక్, హనుమకొండ ఎస్ఈ కె.వెంకట రమణ, డీఈలు, ఏడీఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** ఆదివాసీ గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సీతక్క అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అమ్మలాంటి అడవికి ఎల్లపుడు తోడుండే ఆదివాసీలు అనుబంధాలకు ప్రతీకలుగా నిలుస్తారని పేర్కొన్నారు. అలాంటి ఆదివాసీల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆమె వెల్లడించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా సీతక్క ఆదివాసీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## ఏడీఈ లోక్‌నాథ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, మరిపెడ :** స్థానిక సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ సెక్షన్ పరిధిలో ఉలేపల్లి తానంచెర్ల, ఎల్లంపేట సెక్షన్ పరిధిలో ఎల్లంపేట, గిరిపురం, నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవిపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మరిపెడ సబ్ డివిజన్ ఏడీఈ లోక్ నాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలల్లో విద్యుత్ వినియోగదారులకు 8గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని ఏడీఈ కోరారు.

# ఆర్టీసీ రీజినల్ అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆర్టీసీ రీజినల్ అకౌంట్స్ ఆఫీసర్ గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎల్ రవీందర్ కు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్, డిపో కమిటీ శుక్రవారం హనుమకొండలోని వరంగల్ ఆర్ఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకేతో సన్మానించారు. ఇందులో రీజినల్ సెక్రటరీ శ్రీనివాస్, జి.సజ్జన్ నాయక్, బీఎన్ చారి, ఎల్లయ్య, రవీందర్, రాజు, గౌస్ పాషా, వి.శ్రీనివాస్, భిక్షపతి, పులి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం రుద్రారం గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి ఇచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. బాల్య వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. బాలికను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశ పెట్టి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీణ, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ ప్రవీణ్, పంచాయతీ సెక్రటరీ సాయి చరణ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# నేను ఒంటరినని చెప్పలేదే

కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎలాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.



## ఎన్టీఆర్. ప్రశాంత్ నీల్ కాంబినేషన్

### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# గ్రామీణ నేపథ్యంలో.. కమిటీ కుర్రోళ్లు



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా... పవన్‌కల్యాణ్‌కు అభిమాని అయిన యదు వంశీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. 11 మంది కొత్త హీరోలు, నలుగురు హీరోయిన్లతో ఈ చిత్రం తెరకెక్కింది. సాయికుమార్, గోపరాజు రమణ, సీనియర్ నటి శ్రీ లక్ష్మి, 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ కిశోర్ కీలక పాత్రధారులు. ఇప్పటి వరకూ ఓటీటీ సిరీస్‌లకు నిర్మాతగా వ్యవహరించిన నిహారికకు నిర్మాతగా తొలి సినిమా ఇది. గ్రామీణ నేపథ్యం అంటూ ట్రైలర్లు, పోస్టర్‌లను ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అది గోదావరి జిల్లాల్లోని పురుషోత్తమపల్లి అనే గ్రామం. అక్కడ గ్రామ దేవత బరింకాలమ్మ తల్లి. 12 ఏళ్లకు ఓసారి ఘనంగా జరిగే జాతర. స్నేహానికి మారుపేరుగా ఉండే 11మంది కుర్రోళ్లు. వారి ఆటలు, పాటలు. ఈసారి జాతర జరిగిన పది రోజులకు సర్పంచ్ ఎన్నికలు. ఆ ఎన్నికల్లో శివ (సందీప్ సరోజ్) సర్పంచ్‌గా, అతనికి ఎదురు పోలిశెట్టి బుజ్జి (సాయికుమార్) పోటీ చేయడానికి సన్నాహాల్లో ఉంటారు. అయితే గత జాతరలో 11 మంది స్నేహితుల్లో కులం రిజర్వేషన్ కారణంగా జరిగిన గొడవలో స్నేహితుడు ఆత్రం (నరసింహ) మరణిస్తాడు. దాంతో స్నేహితుల్లో కొందరు తలో దారికి వెళిపోతారు. ఆ స్నేహితులంతా జాతరలో కలిశారా? కులాలను అడ్డుపెట్టుకుని పన్నెండేళ్ల క్రితం జరిగిన గొడవను ఎప్పటికప్పుడు రగిలిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం పరితపించే ఊరి జనాలు ఎవరు? ప్రస్తుత ప్రెసిడెంట్ పోలిశెట్టి బుజ్జి (సాయి కుమార్) పాత్ర ఏమిటి? ఈసారి జాతరను 11 మంది కమిటీ కుర్రోళ్లు ఎలా చేశారు అన్నది కథ. పురుషోత్తమ పల్లి అనే గ్రామంలో 12 ఏళ్లకు ఒకసారి వచ్చే జాతర నేపథ్యంలో సాగే కథ ఇది. దానికి 11 మంది చిన్ననాటి స్నేహితులు, ప్రేమ, రాజకీయం ఇలు పలు అంశాలను మిళితం చేసి దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఫస్టాఫ్ పాత్రల పరిచయం, వారి చిన్నతనం, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ సాగింది. ఇంటర్వెల్ సమయానికి 11 మంది మిత్రుల్లో చిన్న కలహం అది ప్రాణాలు తీసేవరకూ వరకూ వెళ్లడం ఒక ట్విస్ట్‌లాగా ఇచ్చారు. పాత్రల పరిచయం, చిన్నప్పటి విషయాలు చెప్పడం కాస్త సాగదీతగా అనిపించినా స్నేహం మీద ఒక పాట, సంగీతం ఆ భావనను దూరం చేశాయి. 90ల్లో గ్రామీణ ప్రాంతాల జీవలశైలి కులమతాలకు అతీతంగా స్నేహితుల మధ్య మైత్రీ, అప్పటి ఆటలు, ప్రేమకథలు, భావోద్వేగాలను దర్శకుడు తన అనుభవం పరంగా హృద్యంగా, వినోదాత్మకంగా చెప్పాడు. ఫోన్‌లు సోషల్ మీడియా లేని సమయంలో పిల్లల జీవితం ఎలా ఉండేదో చక్కగా ఆవిష్కరించారు. సరదాగా సాగుతున్న స్నేహితుల మధ్య కులం కారణంగా చిన్నపాటి ఘర్షణ, అప్పటిదాకా కులమతాలకు అతీతంగా మెలిగిన స్నేహితులు, ఒక్కసారిగా దూరం కావడం, సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే బుజ్జి ఆ గొడవను రాజకీయ స్వార్ధానికి ఎలా వాడుకున్నాడు? జాతరలో విషాదం ఇవన్నీ కూడా ఉత్కంఠగా సాగుతాయి. 11 మంది మిత్రుల్లో చిన్నవాడైన నరసింహ అలియాస్ ఆత్రం మరణం గుండెల్ని కదిలిస్తుంది. కుర్రోళ్లు అంతా కమిటీగా ఏర్పడటం, జాతర ఘనంగా జరిపించడం వంటి సన్నివేశాలు బాగానే ఉంటాయి. తదుపరి సర్పంచ్ ఎన్నికల సన్నివేశాలు గత ఎన్నికలను తలపిస్తాయి. 'గెలవాలనే ఆశ... ఓడిపోతామనే భయం లేనోడు నిజమైన నాయకుడు, ఓడిపోయి కూడా జనాల్లో ఉండి సేవ చేయొచ్చు' అని శివ చెప్పే డైలాగ్‌లు జనసేన ప్రస్థానాన్ని గుర్తు చేస్తాయి. యూట్యూబ్‌లో కామెడీ టైమింగ్‌తో అలరించిన అతను ఎమోషన్స్ పండించగలడని, అతనిలో కమెడీయన్ మాత్రమే కాదు. మంచి నటుడు ఉన్నాడని నిరూపించాడు. మిగతా ఆర్టిస్టులు అంతా పరిధి మేర నటించారు. వింటేజ్ లుక్ లో చాలా గ్రాండ్ గా తెరకెక్కించారు.




## వినూత్న కథాంశంతో సింబా

ఓ వైపు దర్శకునిగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు కథా రచయితగా వినూత్నమైన కాన్సెప్ట్‌తో పలు సినిమాలకు షోరన్నర్ గా వుంటున్నారు దర్శకుడు సంపత్ నంది. గాలిపటం, పేపర్ బాయ్, ఓదెల రైల్వేస్టేషన్ ఆయన కథలతో వచ్చిన సినిమాలే. ఇప్పుడు ఆయన కథతో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే 'సింబా'. రంగస్థలంలో పవర్ ఫుల్ రోల్స్ లో ఆదరగొట్టిన జగపతి బాబు., అనసూయ లాంటి స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించడంతో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రకృతి నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్, సైంటిఫిక్ ఎలిమెంట్స్ జోడించి మురళీ మనోహర్ రెడ్డి తీసిన 'సింబా' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో ఓ దారణ హత్య జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి పార్థ(కబీర్ సింగ్) గ్రూపుకి సంబధించిన కీలక వ్యక్తి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకుంటారు పోలీసులు. విచారణ జరుగుతుండగానే మరో హత్య జరుగుతుంది. ఈ రెండు హత్యల వెనుక స్కూల్ టీచర్ అక్షిక(అనసూయ), ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఫాజిల్(శీనాథ్ మాగంటి) ఉన్నారని నిర్ధారించిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేస్తారు. ఇంతలో వీరిద్దరిని చంపాలని చూసి వ్యక్తి పోలీసుల సమక్షంలోనే హత్యకు గురౌతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు ఈ వరుస హత్యలకు కారణం ఏమిటి ? ఎవరు చంపుతున్నారు ? పార్థకి, హత్యలు చేస్తున్న వ్యక్తికి లింక్ ఏమిటి ? ఇందులో పురుషోత్తమ్ రెడ్డి(జగపతిబాబు) పాత్ర ఏమిటి ? ఇదంతా మిగతా కథ. 'సింబా'లో బయోలాజికల్ మెమరీ కాన్సెప్ట్ ఆధారంగా ఒక రివెంజ్ డ్రామాగా ఈ కథని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకునేలానే వుంటుంది. మర్డర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తరహాలో సినిమా మొదలౌతుంది. ఫస్ట్ హాఫ్ లో వచ్చే వరుస హత్యలు కథపై ఆసక్తిని పెంచుతాయి. సెకండ్ హాఫ్ లో అసలు పాయింట్ రివిల్ అవుతుంది. ఫారెస్ట్ మ్యాన్ గా జగపతి బాబు క్యారెక్టర్ చుట్టూ వున్న నేపథ్యం ఆసక్తికరంగా తీశారు.

# జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
## లక్నపల్లిలో మొక్కలు నాటిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, వరంగల్/నర్సంపేట :** జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేట మండలంలోని లక్నపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవంలో ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థి జన్మదినం సందర్భంగా మొక్కను విద్యార్థిచే నాటించి, నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం-పచ్చదనంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రామస్తులతో గత ఐదు రోజులుగా పచ్చదనం కార్యక్రమంలో చేసిన పనుల గురించి కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించి తమ గృహాలను పరిసరాలను గ్రామాలను నీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా శుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం లక్నేపల్లి గ్రామపంచాయతీలో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, డీఆర్ డీఓ కౌసల్యాదేవి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 15వ డివిజన్ లో..

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 15వ డివిజన్ రెడ్డిపాలెం రుద్రమదేవి కూడలి వద్ద శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలసి మేయర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మనోహర్, బల్దియా హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ శైలజా, అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, జిల్లా విద్య శాఖ అధికారి వాసంతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి పచ్చదనంతో నిండిపోవాలి

## మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామాలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతతో నిండి ఉండేలా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక కార్పొరేటర్ సునీల్ కుమార్, అధికారులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీగా ముందుకు సాగారు. ఫిల్టర్ బెడ్ వద్ద రోడ్డు డివైడర్ మధ్యలో మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్ లు విద్యార్థులు, మహిళలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలన్నారు. చెట్లతోనే స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కాలుష్యం ఎక్కువైపోతున్న ఈ రోజుల్లో కాలుష్య నివారణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. పలు రాష్ట్రాల్లో నూతన నివాస గృహాలను నిర్మించుకోవాలంటే ముందుగా చెట్లను పెంచాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో కూడా ఇలాంటి నిబంధనలు తీసుకురావాలని సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు కూడా భాగస్వాములయ్యారని పేర్కొన్నారు.







# వరలక్ష్మీ నమోస్తుతే..

నగరంలోని శ్రీ రాజ రాజేశ్వరీ దేవి దేవస్థానంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం అష్ట ఐశ్వర్యాలు కలుగాలని కోరుతూ మహిళామనులు సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైనా మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. - వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ పోలీస్ పరేడ్ మైదానంలో తొలి మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు, భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ తాము నివాసం ఉంటున్న ప్రాంతాలతోపాటు పని చేసే ప్రదేశాల్లో కూడా మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్ కుమార్, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ తో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానుకోటలో భారీగా పోలీస్ బదిలీలు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మానుకోట జిల్లాలో భారిగా పోలీస్ బదిలీలు జరిగేందుకు గ్రౌండ్ సిద్ధమైయిందని తెలుస్తోంది. సీఐ, ఎస్ఐలకు స్థానచలం కలుగనుంది. ఎస్ఐ, సీఐ క్యాడర్ లో ఉన్న దాదాపు అందరికీ ట్రాన్స్ ఫర్ ఆడర్స్ అందనున్నాయి. వీరిని బదిలీ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యేలు సైతం ఓకే చేప్పటంతో జిల్లా పోలీస్ బాస్ ఆడర్స్ తయారు చేసే పని దాదాపు పూర్తి చేశారని వినికిడి.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట : సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ ఎస్ఆర్ యూనివర్సిటీలో శుక్రవారం షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు అవగాహన పెంచుకొని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, షీ టీం ఇన్ స్పెక్టర్ అఫ్ పోలీస్ కె.సుజాత అన్నారు. మహిళలు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. తెలియని వ్యక్తుల నెంబర్స్ నుంచి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257,8712685142,8712685270 కు ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అర్చన, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ ఈ.వీరేందర్, బి.భాస్కర్, మహిళ కానిస్టేబుల్, సువార్త పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com